Dear Sir,
విషయం: PM-KUSUM పథకం కింద యూనిట్ టారిఫ్‌ను ₹3.13 నుండి ₹2.98కు తగ్గించే ప్రతిపాదనపై అభ్యంతరాలు
మహోదయులకు,
తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (TGERC) విడుదల చేసిన ప్రజా నోటీసు ప్రకారం, GST తగ్గింపును కారణంగా చూపుతూ యూనిట్ టారిఫ్‌ను ₹3.13 నుండి ₹2.98కు తగ్గించే ప్రతిపాదనపై మా అభ్యంతరాలను వినయపూర్వకంగా తెలియజేస్తున్నాము.
మా మధ్య కుదిరిన Power Purchase Agreement (PPA) లో యూనిట్ ధర ₹3.13గా స్పష్టంగా పేర్కొనబడింది. ఒకసారి PPA అమలులోకి వచ్చిన తర్వాత, ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలు మరియు మార్గదర్శకాలకు విరుద్ధంగా యూనిట్ ధరను ₹2.98కు ఏకపక్షంగా తగ్గించడం అన్యాయమే కాక చట్టబద్ధం కూడా కాదు.
కొన్ని సౌర పరికరాలపై GST 5%కు తగ్గిన విషయం నిజమే. అయితే అదే సమయంలో సౌర పరికరాలు, ఇతర ముడి పదార్థాలు, రవాణా వ్యయాలు, కార్మికుల వేతనాలు, ఫైనాన్స్ వ్యయాలు మరియు ఇతర నిర్మాణ ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఒక్క 2MW ప్లాంట్ మీద దాదాపుగా 80 లక్షల పెట్టుబడి పెరిగినది.కాబట్టి GST తగ్గింపు వల్ల ప్రాజెక్టు వ్యయం తగ్గలేదు మరియు వాస్తవానికి మొత్తం వ్యయం పెరిగింది.
PPAలో పేర్కొన్న ₹3.13 యూనిట్ ధరను ఆధారంగా చేసుకొని లబ్ధిదారులు పెట్టుబడులు పెట్టి, బ్యాంకు రుణాలు తీసుకొని ప్రాజెక్టులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు టారిఫ్‌ను తగ్గించడం వల్ల ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత తీవ్రంగా దెబ్బతిని, లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది.
కాబట్టి, కొత్త ప్రాజెక్ట్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని యూనిట్‌కు ₹4.00 చొప్పున టారిఫ్‌ను పెంచవలసిందిగా మేము వినమ్రంగా అభ్యర్థిస్తున్నాము.

భవదీయులు,

పేరు: అక్కెం.స్పందన
PPA హోల్డర్ నెం.: 103/10-06-2025
తేదీ: 30/06/2026